

# నవభూమి
## తెలంగాణ అనుబంధం

28 సెప్టెంబర్,2024 శనివారం పేజీలు:11

www.epaper.navabhoomi.in


## శ్రీ చైతన్య కళాశాలలో
# ఫుడ్ పాయిజన్?

- తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థినులు
- తల్లిదండ్రులను అనుమతించని యాజమాన్యం
- విద్యార్థి సంఘాలు, పేరెంట్స్ ఆందోళనతో ఉద్రిక్తత

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 27:** శ్రీ చైతన్య కళాశాలలో విద్యార్థినులకు ఫుడ్ పాయిజన్ కావడంతో వంద మందికి పైగా తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. కలుషిత ఆహారం వల్లనే విద్యార్థినులు అనారోగ్యానికి గురయ్యారని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు ఆరోపిస్తుండగా వైరల్ ఫీవర్ వల్లనే ఇబ్బందులు పడుతున్నారని కళాశాల యాజమాన్యం పేర్కొంది. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు శుక్రవారం మాదాపూర్ లోని అయ్యప్ప సొసైటీలో గల శ్రీ చైతన్య అక్షర సిఓ క్యాంపస్ హాస్టల్ ముందు ధర్నా నిర్వహించాయి. ఎవరినీ లోపలికి అనుమతించక పోవడంతో కొంతమంది చొచ్చుకొని లోపలికి వెళ్లడానికి ప్రయత్నించగా సెక్యూరిటీ గార్డులు తోసివేయడంతో కొంతసేపు ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. పోలీసులను సైతం లోపలికి వెళ్లడానికి ప్రిన్సిపాల్ అనుమతించక పోవడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను మాదాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషనుకు తరలించారు. జ్వరం, ఒళ్ళు నొప్పులు, వాంతులు, విరేచనాల వల్ల తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నామని తమను ఇంటికి పంపించాలని విద్యార్థినులు వేడుకుంటూ కాగితంపై రాసి బయట ఉన్న మీడియా దృష్టికి తీసుకురావడం కలకలం రేపింది.

**జైలు జీవితం కంటే అధ్వాన్నం: విద్యార్థినుల తల్లిదండ్రుల ఆవేదన**




జైలులో ఉన్న ఖైదీల కంటే హాస్టల్ లో ఉన్న మా అమ్మాయిల పరిస్థితి దారుణంగా ఉందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ పిల్లలను చూడడానికి కూడా ప్రిన్సిపాల్ అనుమతించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. హాస్టల్ లో కనీస సదుపాయాలు లేకపోవడం, భోజన వసతి జైలు తిండి కంటే దారుణంగా ఉండడంతో తమ పిల్లలు తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తల్లిదండ్రులు కన్నీరు పెట్టారు.

**అక్రమంగా నడుపుతున్న శ్రీ చైతన్య: పలు విద్యార్థి సంఘాల ధర్నా**

శ్రీ చైతన్య జూనియర్ కాలేజీకి ఎలాంటి అనుమతి లేదని, భవనం కూడా అక్రమమేనని, నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న కళాశాల అనుమతిని రద్దు చేయాలని పలు విద్యార్థి సంఘాలు ధర్నా చేశాయి.

వంద మందికి పైగా విద్యార్థినులు ఫుడ్ పాయిజన్,




వైరల్ ఫీవర్ తో తీవ్ర అనారోగ్యానికి గురైనా కనీసం తల్లిదండ్రులను కూడా అనుమతించడం లేదని ఏబీవీపీ నాయకులు ఆరోపించారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జైలులో ఉన్న ఖైదీలకు సైతం మూలాఖత్ ఇస్తారని, శ్రీ చైతన్య అక్షర సీఓ క్యాంపస్ హాస్టల్ లోకి తల్లిదండ్రులకు కూడా అనుమతి ఇవ్వడం లేదని ఎస్టీవీఎస్ నాయకులు తీవ్ర ఆరోపణలు చేశారు.



ఏడాదికి మూడున్నర లక్షల పైగా ఫీజు వసూలు చేస్తున్న శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా శాఖ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా



నిర్వహిస్తున్న ఈ కళాశాలను మూసివేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

## ఏసీబీకి చిక్కిన వీఎం హెూం ప్రిన్సిపల్ ప్రిన్సిపల్ ప్రభుదాస్



**సరూర్‌నగర్-నవభూమి:** సరూర్ నగర్ విక్టోరియా మెమోరి యల్ రెసిడెన్షియల్ హెూం పాఠశాల (వీఎం హెూం) ప్రిన్సిపల్ వి.ప్రభు దాస్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు. వీఎం హెూం వసతి గృహంలో ఫుడ్ కాంట్రాక్టు సంబంధించి సదరు గుత్తేదారు నుంచి రూ. 29 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో శుక్రవారం రూ. 29 వేలు నగదు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కారు. అధికారులు పాఠశాలలో శుక్రవారం రికార్డులను పరిశీలించారు. పట్టుబడిన ప్రభుదాస్‌ను నాంపల్లి కోర్టులో ప్రవేశపెడతామని చెప్పారు.



## సీపీఆర్‌ని పాఠ్యాంశంగా
# చేర్చాలి: గవర్నర్

**సోమాజిగూడ-నవభూమి:** అకస్మాత్తుగా గుండెపోటు వస్తే కాపాడే సీపీఆర్ శిక్షణ పొందితే ఆపాయంలో ఉన్న వారి ప్రాణాలను కాపాడగలిగే ధైర్యం వస్తుందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు.

కార్డియాక్ అరెస్టు వీక్, ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా శుక్రవారం సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రికి చెందిన సీనియర్ కార్డియాలజిస్టు, ఎలక్ట్రోఫిజియాలజిస్టు హయగ్రీవరావు ఆధ్వర్యంలోని రాజ్‌భవన్‌లో సిబ్బందికి సీపీఆర్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా గవర్నర్ బొమ్మపై సీపీఆర్ సాధన చేశారు. కిమ్స్ ఆస్పత్రి మెడికల్ డైరెక్టర్, క్రిటికల్ కేర్ విభాగం అధిపతి డా.సంబిత్ సాహు, గవర్నర్ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం పాల్గొన్నారు.



## అలరించిన కృతిశెట్టి

**పీర్జాదిగూడ-నవభూమి** వస్త్రదుకాణం ప్రారంభించడమే కాదు.. నృత్యంతో అభిమానులను సినీనటి కృతిశెట్టి అలరించింది. పీర్జాదిగూడలో కాంచీపురం మంగళ గౌరి వస్త్ర దుకాణాన్ని సినీ నటి కృతిశెట్టి ప్రారంభించారు. డైరెక్టర్ కృష్ణమూర్తి నేతృత్వంలో ఏర్పాటైన వస్త్ర దుకాణంలో ప్రత్యేక ఆఫర్లు ఉంటాయన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఫోటోగ్రఫీ అవార్డు అందుకున్న శ్రీకాంత్



**పాపన్నపేట సెప్టెంబర్:27:నవభూమి:** ప్రపంచ పర్యటక దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఫోటోలకు ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించారు..ఈ పోటీలలో మండల కేంద్రమైన పాపన్నపేటకు చెందిన పుర్ర శ్రీకాంత్ కు మెదక్ జిల్లా ఉత్తమ అవార్డు దక్కగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా ప్రశంస పత్రం..తో పాటు మెమొంటోను అందుకున్నారు..శుక్రవారం నాడు పర్యటక దినోత్సవం పురస్కరించుకొని జిల్లాస్థాయి ఫోటోగ్రాఫర్ల పోటీలు నిర్వహించారు..జిల్లా వ్యాప్తంగా ఉన్న చారిత్రక స్థలాలు. పర్యటక కేంద్రాలు ఏకో టూరిజం అంశాలపై ఫోటోలు తీయించగా పాపన్నపేట చెందిన శ్రీకాంత్ ఏడుపాయల క్షేత్రంలోనీ లక్ష్మీనగర్ కమాన్ నుండి ఏడుపాయల వరకు 7 కిలోమీటర్లు..క్షేత్రానికి వెళ్లే దారిలో ఏడు రోడ్డు మలుపులు...ఏడు నది పాయలను ప్రత్యేకంగా ఆకర్షణీయమైన ఫోటోలు తీయడం ద్వారా జిల్లాలో ఉత్తమ అవార్డు దక్కింది..ద్వితీయ బహుమతి మెదక్ చెందిన ఈశ్వర్. తృతీయ బహుమతి దర్శన్. నాల్గవ స్థానంలో పాపన్నపేట మండలం ఎల్లాపూర్ చెందిన ప్రతాప్ లు అవార్డులు అందుకున్నారు.

## ప్లాస్టిక్ వాడకంపై జరిమానాలు

### ప్లాస్టిక్ వాడకంపై పలు దుకాణాలకు జరిమానా విధించిందిన పంచాయతీ అధికారులు





**కాటారం,సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** కాటారం గ్రామ పంచాయతీ లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించి నందున పలుసార్లు చెప్పినప్పటికీ ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించుచున్న హెూటల్ యజమానికి గ్రామ పంచాయతీ అధికారులు 2000/- రూపాయల జరిమానా విదించారు.ఇకపై ఏ షాపులో కూడా ప్లాస్టిక్ కవర్లు వాడవద్దని షాపుల యజమానులకు తెలియజేశారు.ఈ కార్య క్రమములో కాటారం ఎంపిడివొ బాబు,యంపీవో వీరస్వామి, పంచాయతీ కార్యదర్శి శకీర్ ఖాన్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రాణాప్రాయ పరిస్థితిలో ఆదుకున్న ఎమ్మెల్యే డా:వివేక్ వెంకటస్వామి



**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 27 ( నవభూమి ):** భీమారం మండలం ఖాజిపల్లి గ్రామానికి చెందిన శ్రీరాముల శ్రీనివాస్ కిడ్నీ సంబధిత సమస్యతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో జాయిన్ అయ్యారు. వీరి ఆర్థిక పరిస్థితి కారణంగా కాంగ్రెస్ పార్టీ మండల షోషల్ మీడియా కో ఆర్డినేటర్ షడంశెట్టి రమేష్ ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకువెళ్లి పరిస్తితి వివరించగాసానుకూలంగా స్పందించారు.వెంటనే మూడు లక్షల యాభై వేల రుపాయల ఎల్ ఓ సి ని వారికి అందజేశారు. శ్రీనివాస్ మరియు కుటుంబ సభ్యులు రానా పరిస్థితుల్లో మమ్మల్ని ఆదుకున్నారని ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి కీ కృతజ్ఞతలు తెలియచేసారు

# కాటారంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు

- కాటారం గ్రామ పంచాయతీలోని కొన్ని వీధులలో ముమ్మరంగా పారిశుధ్య పనులు







**కాటారం,సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన లో బాగంగా శుక్రవారం రోజున కాటారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శకీర్ ఖాన్ ఆద్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం లొ బాగంగా పంచాయతీ సిబ్బందితో ప్రధాన రహదారులు శుభ్ర పరిచారు.అలాగే చెత్త చెదారం రహదారి వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి ట్రాక్టర్ సహాయంతో గ్రామ పొలిమేర లకు తరలించారు. చికెన్,మటన్ షాప్ ల యజమానులకు రహదారి పై కుళ్లిన మాంసం పడేయద్దని హెచ్చరించారు.పండ్ల,కూరగాయల షాపులు రహదారి పై పెట్టద్దని సూచించారు.మండల కేంద్రం లోని పలు దుకాణాలలో తనిఖీలు నిర్వహించి,ప్లాస్టిక్ వినియోగించవద్దని తెలిపారు.డ్రైనేజీలు,మురికి గుంటలు సిబ్బందితో శుభ్రం చేయించారు.కాటారం హనుమాన్ టెంపుల్ ప్రాంగణంలో చెత్త చెదారం లేకుండా సిబ్బందితో పరిశుభ్రంగా చేయించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బాబు ,మండల పంచాయతీ అధికారి వీరస్వామి,గ్రామ పంచాయతీ కార్యదర్శి శకీర్ ఖాన్,కారోబర్ దోమల శ్రీనివాస్,గ్రామ పంచాయతీ సిబ్బంది,అంగన్వాడి టీచర్ లు, ఏఎన్ఎం లు,ఆశా వర్కర్ లు తదితరులు పాల్గొన్నారు.

# కాటారంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

- కాటారం మండల కూడలిలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూల మాలలు వేసి,పండ్లు పంపిణీ చేసిన పద్మశాలి కులస్థులు
- ముఖ్య అతిథిగా హాజరైన కాటారం డీఎస్పీ జి.రామ్మోహన్ రెడ్డి







**కాటారం,సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రంలో గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి జయంతి సంధర్భంగా కాటారం మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పూల మాలలు వేసి,కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సీఐ నాగార్జున రావు,ఎస్ఐ మ్యాక అభినవ్, కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మండల పద్మశాలి కుల బాంధవులు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాటారం డీఎస్పీ బాపూజీ గారికి పూల మాల వేసి కేక్ కట్టింగ్ చేసారు. అనంతరం పండ్లు,పులిహెూర పాకెట్లు పంచడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పద్మశాలి సంఘం తరుపున హృదయ పూర్వక ధన్యవాదములు తెలియ జేసారు.కొండా లక్ష్మణ్ బాపూజీ గారి ఆశయ సాధనకై వారిని స్ఫూర్తి గా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూపెల్లి రాజు,చీమల రాజు,మాజీ ఎంపీటీసీ జాడి మహేశ్వరి,కాటారం ఎంపిడిఓ బాబు,కాంగ్రెస్ నాయకులు,పద్మశాలి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలకు నూతన దారి ఏర్పాటు చేయండి

**చొప్పదండి,సెప్టెంబర్ 27 (నవభూమి):** చొప్పదండి మండల కేంద్రంలోని శివుని గుడి ఇతర దేవాలయాలకు వెళ్లేందుకు నూతన దారిని ఏర్పాటు చేయాలని సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ కార్యనిర్వాహకుడు చీకట్ల లచ్చయ్య ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వినతిపత్రం సమర్పించారు. గుమలాపూర్ ఎక్స్ రోడ్ నుండి వివేకానంద విగ్రహం, ఆర్నకొండ వైపు పాత నక్షాలో త్రోవ ఉన్నదని, ఈ త్రోవకు కొంత భూమి కేటాయిస్తే దేవాలయాలకు దారి సుగమమవుతుందని పేర్కొన్నారు. అవసరమైన స్థలం ఇవ్వడానికి దాతలు ముందుకు వచ్చినా కొందరు తమ స్థలం అందులో ఉందని అభ్యంతరం చెప్తున్నారని తెలిపారు. నక్షా త్రోవ సర్వే చేపిస్తే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. శివాలయం తో పాటు ఎల్లమ్మ ,దుర్గమ్మ, పెద్దమ్మ, మడేలయ్య, సరస్వతి, సమ్మక్క సారలమ్మ ఆలయాలు ఉన్నాయి. వివేకానంద విగ్రహం నుండి ఆలయాలకు వెళ్లాలంటే మధ్యలో స్మశాన వాటిక వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఆలయాలకు పోయే భక్తులు, స్మశాన వాటికకు పోయే బాధితులు ఇదే దారి ఉపయోగించడం వల్ల అసౌకర్యానికి



గురవుతున్నారని తెలిపారు. ప్రత్యామ్నాయ దారి ఏర్పాటు చేస్తే మంగళపల్లి, వెంకట్రావుపల్లి, కిష్టంపల్లి గ్రామాలకు వెళ్లే ప్రజలకు కూడా సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. పాత నక్ష త్రోవను సర్వే చేపించి హద్దులు ఏర్పాటు చేసి నూతన దారిని ఏర్పాటు చేయాలని కోరారు.

## భీమారం మండలంలో గ్రామపంచాయతీలను సందర్శించిన ఎంపీడీవో







**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 27 ( నవభూమి ):** భీమారం మండల కేంద్రంలోని పొలంపల్లి, ఆరేపల్లి, మద్దికల్, ఎల్కేశ్వరం, మరియు కొత్తపల్లి గ్రామ పంచాయతీలలో ఎంపీడీవో మధుసూదన్ ఆకస్మిక తనిఖీలు చేశారు. ఇందులో భాగంగా గ్రామాలలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. మరియు గ్రామాలలో ఉన్న అంగన్వాడి సెంటర్లను సందర్శించారు. అంగన్వాడీ టీచర్లకు, పంచాయతీ కార్యదర్శులకు మరియు పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సతీష్ రెడ్డి, ఈసీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్లే బ్యాక్ టు సొసైటీ అనే నినాదం అందరూ ఆచరించాలి: ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**దమ్మపేట సెప్టెంబర్ 27 నవభూమి:** ఇటీవల భారీ వర్షాలకు నష్టపోయిన వరద బాధితుల సహాయం కొరకు మూర్తజా కళాబృందం సాంస్కృతిక కళా ప్రదర్శన చేస్తూ విరాళాలు సేకరిస్తున్న సందర్భంగా ఆ బృందాన్ని గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో అభినందించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ మూర్తజా బృందానికి అన్నివేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వరద బాధితులను ఆదుకోవడానికి తన రెండు నెలల జీతం ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించానని, అలాగే మరొక నెల జీతం అశ్వారావుపేట నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు ట్రీట్మెంట్ కోసం ఉపయోగిస్తానని తెలిపారు. అలాగే ప్లే బ్యాక్ టు సొసైటీ అనే నినాదం అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు ఆచరించాలని ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం కళా ప్రదర్శనలో పాల్గొని పచ్చ జెండా ఊపి సహాయ కార్యక్రమ వాహనాన్ని ప్రారంభించారు.

## పాఠశాల విద్యార్థులకు బ్యాగులు,షూలు,వాటర్ బాటిల్స్ పంపిణీ

- ముఖ్య అతిథిగా హాజరైన కాటారం డీఎస్పీ జి.రామ్మోహన్ రెడ్డి





**కాటారం,సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమలు,అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు శుక్రవారం రోజున గంగారం హైస్కూల్లో చదువు తున్నటువంటి విద్యార్థినిలకు బ్యాగులు, షూస్ లు,వాటర్ బాటిల్స్,గ్యాస్ స్టవ్, పొయ్యిని సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు తెప్పల దేవేందర్ రెడ్డి,వారి సోదరులు ప్రభాకర్ రెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి,కాటారం సిఐ నాగార్జున రావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మండల కోశాధికారి నీలారపు సమ్మయ్య,నీలారపు రాజు,గంగారం యూత్ అధ్యక్షులు రాకేష్ ,ఉపాధ్యక్షులు ఉడుత తిరుపతి,మాజీ సర్పంచులు అందె సత్యనారాయణ,బండారి శ్రీధర్,కాల్వ రాజయ్య, ఆకుదరి ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎనగంటి తిరుపతి,బండం రాజిరెడ్డి, గద్దెల రమేష్,జిల్లెల మహేష్,మొగిలి రాజ్ కుమార్ ,పూసల శశికాంత్ ,తాటిపాముల రాజబాబు, సంతోషం శ్రీనివాస్,గద్దల మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భీమారంలో వనదర్శిని కార్యక్రమం









**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 27 ( నవభూమి ):** భీమారం మండల కేంద్రం అటవీ ప్రాంతంలో జడ్.పి.హెచ్.ఎస్ భీమారం స్కూల్ విద్యార్థులకు వనదర్శిని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థులకు నర్సరీలో మొక్కల పెంపకం , వర్మి కంపోస్ట్ తయారు చేసే విధానం, ఫారెస్ట్ లో బ్లాక్ ప్లాంటేషన్ పెంపకము మరియు నిర్వహణ , చెట్లను గుర్తించడం మరియు వాటి వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు , అడవుల ప్రాముఖ్యత, అడవుల వలన ఉపయోగాలు , అడవులు లేకపోతే కలిగే నష్టాలు , అడవులు తగ్గిపోవడానికి గల కారణాలు , గ్లోబల్ వార్మింగ్, అడవులను పెంచడానికి మనం తీసుకో వలసిన జాగ్రత్తలు, వైల్డ్ యనిమల్స్ (కార్నివోర్స్ %ಡ% హెర్బివోర్స్) మొదలగు వాటి గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో శ్రీ సర్వేశ్వర్ అటవీ డివిజనల్ , రత్నాకర్ రావు అటవీ క్షేత్రాధికారి మంచిర్యాల, జి. సుధాకర్, ఉప అటవీ క్షేత్రాధికారి, భీమారం , బి.బానేష్ మరియు ఉపాధ్యాయులు మారయ్య , శ్రీనివాస్ , కవిత, జ్యోతి పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలో ఖజానా ఖాళీ

- గ్రామ పంచాయతీల నిర్వహణకు ఆర్థిక ఇబ్బందులు
- గ్రామాలలో కుంటుపడుతున్న అభివృద్ధి



**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** గ్రామ పంచాయతీలను నిధుల కొరత వేధిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని నెలలుగా పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతోంది. ముఖ్యంగా ఆదాయ వనరులు అంతగా లేని చిన్న పంచాయతీల్లో కనీసం కార్మికులకు వేతనాలు చెల్లించలేని పరిస్థితి. గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛదనం- పచ్చదనం, త్వరలో నిర్వహించే బతుకమ్మ, దసరా పండగ సంబరాలకు నిధుల లేమి సమస్యగా మారనుందని పంచాయతీ కార్యదర్శులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గాడితప్పిన పాలన.. గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వం ఫిబ్రవరి 2న ప్రత్యేకాధికారులను నియమించింది. నిధుల లేమి, సిబ్బంది జీతాల చెల్లింపుల్లో జాప్యం కారణంగా పంచాయతీ పాలన గాడితప్పుతోంది. గ్రామాల్లో పారిశుద్ధ్యం, మురుగు కాలువల్లో పూడికతీత, విద్యుత్తు దీపాల ఏర్పాటు, తాగునీటి పైప్‌లైన్‌ల లీకేజీలు, ట్రాక్టర్లకు డిజిల్ కొరత ఇలా.. అనేక సమస్యలు రాజ్యమేలుతున్నా పట్టించుకునే వారు కరవయ్యారు. ప్రత్యేకాధికారులు సైతం చేసేదేమీ లేక పంచాయతీలను పెద్దగా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. జాడలేని ఎస్ఎఫ్‌సీ నిధులు ఈ ఏడాది జనవరిలో కేంద్ర ప్రభుత్వం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు కొద్దిమేర గ్రామ పంచాయతీ ఖాతాల్లో జమయ్యాయి. వాటితో పంచాయతీ కార్యదర్శులు కొన్ని నెలలుగా నెట్టుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన ఎస్ఎఫ్‌సీ (స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్) నిధులు సైతం గత కొన్ని నెలలుగా విడుదల కాలేదు. గతంలో సర్పంచులు గ్రామాల్లో చేసిన పనులకు సైతం బిల్లులు చెల్లించాల్సి ఉంది.

బ్లీచింగ్, వీధిలైట్లు, చేతిపంపుల సామగ్రి కొనుగోలు, పంచాయతీ నిర్వహణ ఖర్చులు ఇవ్వాల్సి ఉంది. ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడంతో ప్రత్యేకాధికారులు పంచాయతీ పాలనను పెద్దగా పట్టించుకోవడం లేదు. దీంతో పూర్తిస్థాయిలో బాధ్యతలు పంచాయతీ కార్యదర్శులపై పడటంతో వారు అప్పులు చేసి పనులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

# చొప్పదండి విండోను సందర్శించిన తమిళనాడు సహకార బ్యాంకు బృందం



**చొప్పదండి,సెప్టెంబర్ 27 (నవభూమి):** చొప్పదండి సింగిల్ విండో ను శుక్రవారం తమిళనాడు సహకార బ్యాంకు బృందం సందర్శించింది. సిటీఐ ట్రైనింగ్ లో భాగంగా బ్యాంకు బృందం, ఆర్ సి ఎస్ సిబ్బంది, పిఎసిఎస్ కార్యదర్శులు 40 మంది క్షేత్రస్థాయి సందర్శన నిమిత్తం వచ్చారు.
వీరికి సంఘం అభివృద్ధి గురించి, సంఘం పొందిన అవార్డులు, ఎన్సీడీసీ, న్యాఫ్ స్కాబ్ రైతులకు ఇస్తున్న రుణాలు , ఎరువులు పురుగు మందులు గోదాముల గురించి వివరించారు. కరీంనగర్ జిల్లా సహకార బ్యాంకు రైతులకు సకాలంలో పంట రుణాలు , దీర్ఘకాలిక రుణాలు రైతులకు అందే విధంగా తోడ్పడుతుందన్నారు. ఇఫ్కో కంపెనీ రైతులకు సరిపడా ఎరువులను సరఫరా చేస్తున్నారని తద్వారా రైతులకు సకాలంలో ఎరువుల కొరత లేకుండా గోదాముల్లో నిలువ చేస్తున్నామని తెలిపారు. ఇఫ్కో కంపెనీ సంఘానికి ఉచితంగా డ్రోన్ అందించిందని తద్వారా రైతులు వారి పంట పొలాలకు డ్రోన్ ద్వారా పిచికారి చేస్తున్నారని కూలీల కొరతను అధిగమిస్తున్నారని వివరించారు. పంట రుణం పొందిన ప్రతి రైతుకు పంట పెట్టుబడి కింద అదనంగా ఒక ఎకరాకు 20వేల రూపాయల చొప్పున రుణ సదుపాయం అందిస్తున్నామని సొసైటీ సభ్యుడు చనిపోతే 15000 దహన సంస్కారాల నిమిత్తం అందజేస్తున్నామని, సొసైటీ సిబ్బందికి, రైతులకు ఇన్సూరెన్స్ సొసైటీ తరపున చేయించామని తెలిపారు. సీఈవో కళ్లెం తిరుపతి రెడ్డి , డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి, లంబు రాజిరెడ్డి సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండా లక్ష్మణ్ బాపూజి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి-** తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు , బడుగు,బలహీన వర్గాల స్ఫూర్తిప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజి అని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని పురస్కరించుకొని ఐ.డి.ఓ.సి. లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజి జయంతి వేడుకల్లో ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజి చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ గర్వించ దగ్గ గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, తెలంగాణ మహోద్యమంలో విరోచితంగా కృషిచేసిన స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించుకోవడం అత్యంత గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యు అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, బిసి సంక్షేమ అధికారి నరసింహ స్వామి బిసి సంఘ నాయకులు, అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం

**కొత్తగూడెం సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** హైదరాబాద్ హరిహర హెూటల్లో శుక్రవారం తెలంగాణ ఉద్యమకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నుండి ప్రవీణ్, మసూద్, ఇమ్రాన్, నవతన్ తదితరులు పాల్గొన్నారు

# మండలంలో పలు గ్రామాలలో డ్రై డే కార్యక్రమాలు

- ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన
- పోతుల్వాయి,లక్ష్మీపూర్, బస్వాపూర్ గ్రామాల్లో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలు






**కాటారం,సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పలు గ్రామాల్లో కాటారం వైద్యాధికారిణి డాక్టర్.ఎం మౌనిక ఆదేశాను సారంగా అన్ని సబ్ సెంటర్లలలో,గ్రామాలలో డ్రై డే,స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గంగారం, దామరకుంట,





చింతకాని, బస్వాపూర్, కొత్తపల్లి, ఇబ్రహీంపల్లి, ధన్వాడ, శంకరంపల్లి, కొత్తపల్లి, కాటారం, గారెపల్లి గ్రామాలలో శుక్రవారం రోజున డ్రై డే కార్యక్రమాలు నిర్వహించారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు కూడా చేపట్టారు. పోతుల్వాయి, లక్ష్మీపూర్, బస్వాపూర్ గ్రామాలలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరాలలో వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేయడం జరిగింది. డ్రై డే కార్యక్రమాలలో,స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలలో ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల,పరిసరాల పరిశుభ్రతల పట్ల అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఎలాంటి వ్యాధులు రావని ప్రజలకు తెలియజేశారు. మురికి గుంటలలో నీరు నిల్వ ఉన్నట్లయితే దోమలు పుట్టి పెరుగుతాయని తెలియజేశారు. ఇంటి చుట్టూ మురికి గుంటలలో నీరు నిల్వ ఉన్నట్లయితే వెంటనే పూడ్చివేయాలని,కొబ్బరి బోండాలు,ప్లాస్టిక్ కవర్లు,పాత టైర్లు ఉంటే తీసివేయాలని సూచించారు. కూలర్లలో నీరు మారుస్తూ ఉండాలని,పూల కుండీలలో ఉన్న నీటిని కూడా తొలగించి ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ఉండాలని,దోమలు కుట్టకుండా పుట్టకుండా చూసుకోవాలని, త్రాగునీటిని కాచి వడబోసిన చల్లార్చిన పిదపనే త్రాగాలని,దోమ తెరలు వాడాలని,కిటికీలకు జాలీలు వేసుకోవాలని, తలుపులకు కూడా జాలి డోర్స్ పెట్టుకోవాలని అవగాహన కల్పించారు. జెట్ బిళ్ళలు వాడాలి అని తెలియజేశారు. ఈ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాల లో ఏంఎల్ఎచ్ పి డాక్టర్,గీత,డాక్టర్ సుమన్ హెల్త్ సూపర్వైజర్ సరళ,హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, ఏఎన్ఎం లు సరళ విజయలక్ష్మి,కె.రజిత మేడిపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ రాకేష్,ఆశా వర్కర్ లు లక్ష్మీ ,శారద,రజిత, సంధ్య,కే.లక్ష్మి గ్రామ పంచాయతీ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

- విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఫోరం నాయకులు శ్రీధర్ మహేంద్ర

**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** ఆచార్య కొండా లక్షణ్ బాపూజీ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు. స్వాతంత్ర సమరయోధులు, తొలి తెలంగాణ ఉద్యమ కారుడు ఆచార్య కొండా లక్షణ్ బాపూజీ జయంతి సందర్భంగా సంగారెడ్డి లో గల ఆయన విగ్రహనికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ,ఆచార్య కొండా లక్షణ్ బాపూజీ స్వాతంత్ర ఉద్యమనికి తొలి తెలంగాణ ఉద్యమనికి, సహకార సంఘాల ఉద్యమల్లో కీలక పాత్ర పోషించారని ఆయన సేవలకు గుర్తింపు గా భావి తరాలు గుర్తించే లా అయన స్ఫూర్తి కి చిహ్నంగా ఆయనకు భారత రత్న ప్రకటించాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వలు కృషి చేయాలని అన్నారు ఇట్టి కార్యక్రమం లో ఫోరమ్ ఉపాధ్యక్షులు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, తేజస యువత అధ్యక్షులు డి పాండు. ఫోరమ్ సహా కార్యదర్శి శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు సాయి వరాల తదితరులు పాల్గొన్నారు.



# గూడ్స్ ట్రాలీ ఢీకొనడంతో చావు బతుకుల మధ్య యువకుడు

- భార్య నిండు గర్భిణి
- మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలింపు
- దాతలు సహకరించాలని వేడుకోలు

**జన్నారం, నవభూమి :-** గర్భిణీ అయినా తన భార్యను చూసేందుకు గురువారంసైకిల్ మోటార్ పై జన్నారం నుంచి లక్షెట్టిపేట వెళుతున్న యువకుడుని ముత్యంపేట చౌరస్తావద్ద డ్రైవర్ మద్యంమత్తులో అతివేగంగా గూడ్స్ ట్రాలీతో ఢీకొనడంతో జన్నారం మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన ముజీప్ తీవ్ర గాయాలు పాలయ్యాడు. గుడ్ ట్రాలీ బలంగా ఢీకొనడంతో కాళ్లు,చేతులు, మెడ చోట్ల తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే ఆయనను స్థానికంగా ఉన్న ఆసుపత్రులకు తరలించడంతో వైద్యులు పరిశీలించి మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆపరేషన్ కోసం లక్షలాది రూపాయలు కావడంతో నిరుపేదలైన







ఆయన కుటుంబం తీవ్ర దుక్క సాగరంలో మునిగిపోయింది. ఇప్పటికే అతని స్నేహితులుకొంత ఆర్థిక సహాయం అందజేశారు మెరుగైన వైద్యం అందించేదుకు దాతలు సహాయం అందించాలనికుటుంబికులు కోరుతున్నారు. సహాయం చేయవలసిన ఫోన్ పే, గూగుల్ పే నెంబర్ వాసాల అశోక్ 9542114241,సింగసని సంతోష్ 9908173166 లకు పంపగలరని కోరుతున్నారు.

# స్వచ్ఛందంగా గుంతలు పూడ్చుకున్న గ్రామస్తులు





**కాటారం, సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** కాటారం గ్రామ పంచాయతీలో గల ఎర్రగుంటపల్లి గ్రామంలో మిషన్ భగీరథ పైపులైన్ వేసే ముందు గ్రామంలోని సీసి రోడ్లను పగులగొట్టి అందులో నుండి పైపు వేయడం జరిగింది. కానీ ఆ గుంతలను కాంట్రాక్టర్ కాంక్రీట్ తో పూడ్చడం మర్చిపోయారు. ఆ గుంతల వలన ఎంతో మంది బైక్ ల పై నుండి కిందపడి గాయాల బారిన పడ్డారు. ఇది గమనించిన ఎర్రగుంటపల్లి గ్రామం లోని కొంత మంది యువకులు, పెద్దలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి స్వంత డబ్బులతో కంకర, ఇసుక,సిమెంట్ బస్తాలు తీసుక వచ్చి కొన్ని గుంతలను పూడ్చడం జరిగింది. గుంతల మయ మైన రోడ్ ను కంకర సిమెంట్‌తో క్లియర్ చేసిన యువకులను పలువురు అభినందించారు

# మహనీయులు ఆచరించి చూపిన మార్గం ఆదర్శనీయం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**(మంచిర్యాల సెప్టెంబర్ 27 నవభూమి)** మహనీయులు తాము ఆచరించి చూపిన సన్మార్గం అందరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావాత్ మోతిలాల్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్ లతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహనీయుల చరిత్రను కాపాడుతూ వారి ఆశయాలను భావితరాలకు అందించాలని, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదాత అని, మహనీయుల చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని భావితరాలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలువేరు సదానందం, నాయకులు గుండేటి యోగేశ్వర్, చిలగాని సుదర్శన్, గడ్డం సుధాకర్, బండి మల్లికార్జున్, దోమల రమేష్, టిపిసిసి జిల్లా అధ్యక్షుడు వేముల రమేష్, బిసిసంఘాల నాయకులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు మండల కమిటీ అధ్యక్షుడుగా రమేష్

**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 27:** పి ఆర్ టి యు గార్ల మండల కమిటీ అధ్యక్షుడుగా స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు చింత నిప్పు రమేష్ ఏకగ్రీవంగా రెండోవ సారి ఎన్నికైయ్యారు. శుక్రవారం గార్లలో జరిగిన సమావేశంలో రమేష్ తో పాటు సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ మహమూద్ అలీ, అసోసియేట్ అధ్యక్షుడు గా భూక్యా రమేష్, మహిళా ఉపాధ్యక్షురాలిగా మంజుల, మహిళా కార్య దర్శి గా ప్రశాంతి కుమారి, జిల్లా కార్యదర్శుగా నాగేశ్వరరావు, సంపత్ కుమార్ చార్యులు, ఉపాధ్యక్షులు గా వెంకటేశ్వర్లు, వేణు, జయరాజులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన 25 ఉత్తర్వులు అసంబద్ధంగా ఉందని తక్షణమే ఉత్తర్వులను నిలుపుదల చేయాలని,

# జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి కృషి

**మంచిర్యాల సెప్టెంబర్ 27 నవభూమి:** జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కల్పన, జిల్లా యువజన క్రీడ అధికారి కీర్తి రాజ్ వీరు, లయన్స్ క్లబ్ ప్రతినిధులతో కలిసి ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అటవీ శాతం అధికంగా ఉందని, వివిధ పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, ఈ క్రమంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో కవ్వాల్ టైగర్ రిజర్వ్, ఎల్లంపల్లి ప్రాజెక్టు, శివ్వారం మొసళ్ళ అభయారణ్యం, గాంధారి ఖిల్లా, పెద్దయ్య గుట్ట ఆలయం, బుగ్గ రాజేశ్వర స్వామి ఆలయం,ఎం సిసి క్వారీ, గూడెం సత్యనారాయణ స్వామి ఆలయం, జలపాతాలు, అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసి పర్యాటక



రంగానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చే విధంగా అధికారులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ అధికారి అనిత, లయన్స్ క్లబ్ ప్రతినిధులు కట్కూరి సత్యనారాయణ, పైడాకుల రాజన్న, ఆదర్శ వర్ధన్ రాజు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## స్వరాష్ట్ర సాధనలో అలుపెరగని కృషి చేసిన

# నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్
- జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి–** స్వాతంత్ర సమరయోధుడు, తొలి, మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి వేడుకలను ఈరోజు మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి గురువారం పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.... కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని, దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. కొమరంభీం జిల్లా, వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించారు. 1952 ఎన్నికల్లో తొలిసారి ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన కొండాలక్ష్మణ్ బాపూజీ హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ శాసనసభలకు ప్రాతినిధ్యం వహించారని, శాసన సభ డిప్యూటీ స్పీకర్ గా, ఎక్సైజ్, చేనేత, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రిగా ప్రజలకు



సేవలు అందించారని అన్నారు. 1969 తెలంగాణ తొలి దశ, మలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారని వారి జీవిత పోరాటం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈకార్యక్రమంలో ఏఆర్ డి.ఎస్పి విజయ్ ప్రతాప్, సైబర్ క్రైమ్ డిఎస్పీ శ్రీనివాసరావు,ఆర్ ఐ లు అనిల్, నాగేశ్వర్ రావు , ఎస్.బి ఇన్స్పెక్టర్ చంద్ర మౌళి, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నరేందర్, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.
జిల్లా పోలీస్ కార్యాలయం మహబూబాబాద్ జిల్లా

# ఉన్న పొలం లాక్కొని.. కుల బహిష్కరణ

- 11గుంటల పొలం కోసం మూడేళ్ళుగా అధికారుల చుట్టూ ప్రదక్షణలు
- ఇప్పటికీ న్యాయం చేయకుంటే కుటుంబంతో ఆత్మహత్య చేసుకుంటాం!
- జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బాధితులు

**మెదక్ ప్రతినిధి నవభూమి–** రాకెట్ యుగంలో సైతం కొన్ని గ్రామాలలో కుల బహిష్కరణలు, ఉరి నుండి వెలివేయడం వంటి ఘటనలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం ఇలాంటి వాటిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన ఇప్పటికీ గ్రామాలలో మార్పు రావడం లేదు. అలాంటి ఘటనే మెదక్ జిల్లా చేగుంట మండలం వల్లభపూర్ లో వెలుగులోకి వచ్చింది. వల్లభపూర్ గ్రామానికి చెందిన బత్తుల లింగయ్య కు గ్రామ శివారులో సర్వే నం. 209/76లో 11గుంటల భూమి గత25 సం. నుండి కాస్తులో ఉంటూ సాగుచేస్తున్నామని తెలిపారు. గత మూడు సంవత్సరాల క్రితం అదేగ్రామీకి చెందిన యాదవ కులస్తులు మీరు సాగుచేసే భూమి దేవాలయానికి చెందినదని వేసిన పంటను సైతం జేజిబి ద్వారా తొలగించి నష్టం కల్గించినట్లు పేర్కొన్నారు. ఈ విషయం పై ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తమ పొలం లోని పంటను ఎందుకు ధ్వంసం చేశారని ప్రశ్నిస్తే దాడికి పాల్పడమే కాకుండా గ్రామంలో ని యాదవులు ఎవ్వరు వారితో మాట్లాడవద్దని కులం నుండి బహిష్కరిస్తున్నట్లు కుల బహిష్కరణ చేసారని



ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయం పై జిల్లా అధికారులకు,ప్రజావాణిలో, కలెక్టర్, ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన ఇప్పటికి సమస్య పరిష్కారం కాక పోగ పిర్యాదు చేస్తారా అని మా ఇంటి పై దాడులకు పాల్పపడ్డారని తెలిపారు. ఇప్పటికీ గ్రామంలో పండగలు జరిగిన, కులస్తులు మరణించిన రాకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు. శుక్రవారం మెదక్ జిల్లా కలెక్టర్ కు మరోసారి కుటుంబం తో కలిసి తమకు న్యాయం జరిగేలా చూడాలని లేని పక్షంలో కుటుంబం తో సహా మాకు చావే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేసినట్లు వెల్లడించారు. స్పందించిన కలెక్టర్ జిల్లా బిసి సంక్షేమ సంఘం అధికారి నాగరాజు గౌడ్ కు సమస్యను పరిష్కరించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.

# కాటారంలో రజక కులస్థుల ఆవేదన,దిగ్భ్రాంతి

### జయంతి రోజున చాకలి ఐలమ్మ విగ్రహానికి అవమానం

### కాటారం రజక సంఘం సభ్యుల ఆవేదన



**కాటారం,సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** చాకలి కులమని అవమాన పరిచే విధంగా,ప్రభుత్వ అధికారులు కాటారం సెంటర్లో గురువారం రోజున జరిగిన చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు అధికారిక ప్రభుత్వ కార్యక్రమం అయినప్పటికీ ఏ ఒక్క అధికారి కూడా హాజరు కాకుండా,కనీసం కాటారం మండల కేంద్రంలో ఏ ఒక్క ప్రభుత్వ కార్యా లయంలో కూడా నివాళు లర్పించకుండా కావాలని విస్మరించారని, కేవలం మేము బట్టలు ఉతుక్కొని మురికి తీసేవారిమని వివక్షతోటే మా చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ముట్టు కోవడానికి కూడా ఎవరు రాలేదని దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. మరొకసారి ఇలాంటి వివక్షను మాపై చూపిస్తే,అధికారులపై కుల అహంకార ధిక్కరణ క్రింద, జిల్లా కలెక్టర్ కు, జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు మర్యాద ఇచ్చి పుచ్చుకోవాలని కాటారం రజక సంఘం నుండి విజ్ఞప్తి చేస్తున్నాం అని పేర్కొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



**చొప్పదండి, సెప్టెంబర్ 27 (నవభూమి):** తెలంగాణ ఉద్యమంలో తనదైన పాత్ర పోషించిన స్వాతంత్ర సమరయోధుడు మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఘనంగా నిర్వహించారు. చొప్పదండి మున్సిపల్ కార్యాలయ ఆవరణలోశుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడని, తెలంగాణ వాది, తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని కొనియాడారు. కార్యక్రమంలో కమిషనర్ కే. నాగరాజు, చైర్మన్ నీరజ, జూనియర్ సహాయకులు అంజయ్య, రాజయ్య నాయకులు మల్లేశం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ సీనియర్ సిటిజన్స్ దినోత్సవం

**కొత్తగూడెం సెప్టెంబర్ 27 నవభూమి జిల్లా బ్యూరో:** అంతర్జాతీయ సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వృద్ధుల సంక్షేమ శాఖ వారు వరప్రసాద్, నరేష్ ల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన వారోత్సవాలలో భాగంగా కొత్తగూడెం పోస్టాఫీసు సెంటర్ నుండి బస్టాండ్ వరకు తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ విద్యానగర్, వివిధ ఆర్గనైజేషన్ ల తో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న సీనియర్ సిటిజన్స్ అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సహాయం చేయాలని, ఉచితంగా వైద్య సేవలు, బస్సులు, రైల్వే లలో యాభై శాతం రాయితీ ఇవ్వాలని, లక్షా యాభై వేల రూపాయల లోపు ఆదాయం వున్న సీనియర్ సిటిజన్స్ కు ఆసరా పెన్షన్ లు మంజూరు చేయాలని కోరారు.

# వీపనగండ్ల మండల కేంద్రంలో మండల స్థాయి

## కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అండర్14, అండర్ 17 క్రీడా పోటీలు

**వీపనగండ్ల సెప్టెంబర్ 28 నవభూమి** వీపనగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్ జి ఎఫ్(స్కూల్ క్రీడా పోటీలు ఫెడరేషన్) మండల స్థాయి కబడి, ఖో ఖో, వాలీబాల్, అండర్14, అండర్ 17ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై కె.రాణి, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని వివిధ(8) పాఠశాలల నుండి ఈ ఎస్ జి ఎఫ్ మండల స్థాయి ఆటల పోటీలకు రత్నగిరి ఫౌండేషన్ శ్రీ జూపల్లి అరుణ్ మరియు మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఎత్తంకృష్ణయ్య ఆర్థిక సహాయం అందజేశారు. క్రీడలకు సహకరించిన రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్యను చాలుతో ఘనంగా సన్మానించారు.అలాగే ఈ క్రీడల పట్ల విద్యార్థులలో శారీరక మరియు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తుందని మండల విద్యాధికారి నరసింహ అన్నారు. ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రెటరీ జి .సురేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్ మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, రఘు, కురుమూర్తి, మరియు ఉపాధ్యాయులు ఆనంద్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, కురుమూర్తి, బలరాం, మరియు సి ఆర్ పి వెంకటేష్ , నాగరాజు పాల్గొన్నారు.

క్రీడ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన స్థానిక ఎస్సై రాణి, ఈ క్రీడల పోటీల్లో గెలుపొందిన విజేతలుగా. 1. ఖో ఖో లో బాలురు అండర్ 14 (బాలుర)



మొదటి విజేత-జడ్.పి.హెచ్.ఎస్ (బాలుర) వీపనగండ్ల.రెండో విజేత - జడ్.పి.హెచ్.ఎస్ బొల్లారం.ఖో. ఖో లో అండర్ 14 (బాలికలు).
మొదటి విజేత-జడ్.పి.హెచ్.ఎస్ తుంకుంట.
రెండవ విజేత-జడ్.పి.హెచ్.ఎస్ కల్వరాల. 2. కబడ్డీ అండర్ 14. (బాలుర)
మొదటి విజేత-విజేత-జడ్.పి.హెచ్.ఎస్ వీపనగండ్ల. రెండవ విజేత-జడ్.పి.హెచ్.ఎస్ కల్వరాల. 3. కబడి అండర్ 17. (బాలుర).
మొదటి విజేత-జడ్.పి.హెచ్.ఎస్ సంగినేనిపల్లి.
రెండవ విజేత-జడ్.పి.హెచ్.ఎస్ కల్వరాల. కబడి అండర్ 17 (బాలికలు).మొదటి విజేత-జడ్.పి.హెచ్.ఎస్ తుంకుంట.
రెండవ విజేత-జడ్.పి.హెచ్.ఎస్ వీపనగండ్ల.వాలీబాల్ అండర్ 17.
మొదటి విజేత-జడ్.పి.హెచ్.ఎస్ సంగినేనిపల్లి.
రెండో విజేత-జడ్.పి.హెచ్.ఎస్ కల్వరాల. విజేతలుగా నిలిచారు.









# కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**చొప్పదండి,సెప్టెంబర్ 27 (నవభూమి):** కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు చొప్పదండి చేనేత సహకార సంఘం భవన్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నేత కార్మికులు సాంబారి కనుకయ్య, కొక్కుల దేవయ్యలను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విజయలక్ష్మి, పట్టణ పద్మశాలి సంఘం అద్యక్షులు దండె రాజయ్య, ఉపాధ్యక్షులు వల్లాల నగేశ్, పవర్ లూమ్ యాజమాన్య సంఘం అద్యక్షులు ఎన్నం మునిందర్, కౌన్సిలర్లు మహేశుని సంధ్యమల్లేశం, దండె జమునక్రిష్ణ, చేనేత సహకార సంఘం అద్యక్షులు అనుమల్ల నర్సయ్య,ఇప్పనపల్లి సాంబయ్య, క్యాతం పురుషోత్తం , పెంటి భూమయ్య, కళ్యాడపు శ్రీనివాస్, జక్కని మల్లేశం, చేనేత సహకార సంఘం కార్మికులు పాల్గొన్నారు

# హెచ్ఐవిపై అవగాహన

**జన్నారం, నవభూమి :-** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మంచిర్యాల ఆధ్వర్యంలో జన్నారం బస్టాండ్ లో కళా జాతర బృందం చే హెచ్ఐవి పైన అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు హెచ్ఐవి వైరస్ వ్యాప్తి చెందే విధానము గురించి అవగాహన కల్పించారు అనంతరం ఇంజన్ పెల్లి జెడ్ పి ఎస్ ఎస్ స్కూల్లో ఐ ఈ సి క్యాంపెనింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఎం డి ఓ సంతోష్, స్నేహ, ఎన్జీవో ఐసిటిసి కౌన్సిలర్ ఆంజనేయులు, వై ఆర్ జి కె లింక్ వర్కర్స్ సుధారాణి,స్వప్న, విజయ తదితరులు పాల్గొన్నారు.






# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతుల ప్రధానం

## వోక్సన్ యూనివర్సిటీని సందర్శించిన విద్యార్థులు, లైన్స్ క్లబ్ సభ్యులు




**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** లైన్స్ క్లబ్ సంగారెడ్డి ఆదర్శ మరియు వోక్సన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పెద్ద చెలిమడ హైస్కూల్ 9, 10, తరగతి విద్యార్థులు, శుక్రవారం యూనివర్సిటీ సందర్శన, అనంతరం గోవిందా రాజు మాట్లాడుతూ ఆటలు, విద్యార్థుల జీవితంలో ఎంతో దోహద పడుతాయి అన్నారు, ఉన్నత విద్య అభ్యాసానికి మార్గదర్శనం, చేస్తుందన్ననారు . మాజంలో సేవాభావం తో మెలగాలని వారికి శ్రీ లయన్ గోవిందరాజు , మాజీ లైన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ మార్గదర్శనం చేశారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సంగారెడ్డి ఆదర్శ కార్యదర్శి శ్రీ లయన్ రామప్ప , అనంతరావు కుల్కర్ణి డిస్టిక్ సెక్రెటరీ , లియో ప్రత్యూష లియో జిల్లా లైసెన్ అధికారి, లయన్ ఈశ్వరరావు జిల్లా కార్యదర్శి, యూనివర్సిటీ విద్యార్థులు మైఖేల్ , ఉత్సవ్ , ప్రీతి రెడ్డి , వంశీధర్ , ఉదయ్ష, సుదన్, వృద్ధి అగర్వాల్, పెద్ద చైల్డ్ మెడ స్కూల్ టీచర్లు సోమలింగం , దుర్గయ్య పాల్గొన్నారు.

# ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి, సెప్టెంబర్27 (నవభూమి):** చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. వరద కాలువకు తూములు ఏర్పాటు చేసి మోతె కాలువల ద్వారా 248 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలోని దాదాపు 27 వేల ఎకరాల నాన్ కమాండ్ ఏరియాకు సాగునీరు అందించేందుకు పనులు ప్రారంభించారు. చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో భూ నిర్వాసితులతో కలసి శుక్రవారం మేడిపల్లి సత్యం భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోతె రిజర్వాయర్ కి ప్రత్యమ్నాయంగా చేపట్టిన మోతె కాలువల పనులను తొందర్లోనే పూర్తి చేసి ఇక్కడి రైతుల కాళ్ళు కడుగుతామన్నారు. కాలువల కోసం తమ విలువైన భూములు ధారాదత్తం చేసిన వారికి ఏమిచ్చినా ఋణం తీర్చుకోలేమని, వారికి ఎంత చేసినా తక్కువేనని వారికి పాదాభివందనాలు తెలియజేస్తున్నామని తెలిపారు. రాబోవు రోజుల్లో చొప్పదండి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని, ప్రతీ పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో నిర్వాసిత రైతు కుటుంబాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలతో పాటు గుమ్లాపూర్, కాట్నపల్లి, సాంబయ్యపల్లె, మల్లన్నపల్లె గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 109 జయంతి వేడుకలు

- ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, పద్మశాలి సంఘం నాయకులు





**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** తెలంగాణ అస్తిత్వాన్ని చాటేందుకు బాపూజీ నడిపిన రాజీలేని పోరాటాలు, తెలంగాణ సోయి కలిగిన స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణా ఉద్యమనేత కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి ని పురస్కరించుకొని శుక్రవారం సంగారెడ్డి పట్టణం లోని ఎఫ్ ఆర్ ఎస్ పక్కన ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి, పట్టణ పురపాలక సంఘం చైర్మన్ విజయలక్ష్మి లు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణవాది, స్వాతంత్ర్య పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109 జయంతి వేడుకను వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ నిరంకుశ నిజాం కు వ్యతిరేకంగా ఉద్యమం నాయకులలో ప్రముఖుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర చేనేత సహకార రంగానికి విశేష కృషి చేసిన కృషివలుడు, పౌర హక్కుల పై తీవ్ర నిర్బంధం కొనసాగుతున్న రోజులలో తానే సిటిజన్ ప్రొటెక్షన్ కమిటీని ఏర్పాటు చేసి ప్రజా చైతన్య కార్యక్రమాలు రూపొందించారని తెలిపారు. 1969 లో తెలంగాణ రాష్ట్రం కోసం తొలి దశ తెలంగాణ ఉద్యమానికి అండగా నిలిచారని అన్నారు సామాజిక న్యాయం, క్రమశిక్షణ , దీక్ష, దృఢసంకల్పం కలిగిన వ్యక్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అందరికి ఆదర్శనీయులన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అండగా దీక్షను చేయడమే కాకుండా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసి ఉద్యమానికి అండగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేసుకున్నారు.వారి ఆశయ సాధనలో అధికారులు ప్రజాసేవలో ప్రజా సమస్యలు త్వరతగతిన పరిష్కరించాలని అధికారులను కోరారు.

అనంతరం ఓల్డ్ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన జయంతి కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ సీఈఓ జానకి రెడ్డి,వెనుకబడిన తరగతుల జిల్లా అధికారి జగదీష్ జ్యోతి ప్రజ్వలన చేసి , కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ గారు తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు జిల్లా అధ్యక్షులు వెంకట హరిహర కిషన్, గుండు సత్యనారాయణ, ఎం. మల్లేశం, జి. పండరి , టి అశోక్, పుండరీకం, మురళి, రాఘవులు, గందేమల్లె రాజు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు, మహిళలు లక్ష్మి, విజయ లక్ష్మి, వివిధ సంఘాల నాయకులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో

# మామిడి రైతులకు అవగాహన సదస్సు






**వీపనగండ్ల సెప్టెంబర్ 28 నవభూమి-** వీపనగండ్ల మండలం వీపనగండ్ల గ్రామం రైతు వేదికలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో మామిడి రైతులకు నెలవారీగా చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులపై మరియు క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది,భారత ప్రభుత్వం క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాను మామిడి క్లస్టర్ గా ఎంపిక చేయడం జరిగింది, ఉమ్మడి జిల్లాలో సుమారుగా 57 వేల ఎకరాలలో మామిడి తోటలు సాగు అవుతున్నది. అందుకుగాను కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాను మెగా క్లస్టర్ గా కేటాయించింది. దీని ముఖ్య ఉద్దేశం మామిడి పంటకు ముందు, పంట దశలో, కోత అనంతరం సంబంధించిన యాజమాన్య చర్యలు సకాలంలో చేపడుతూ, మామిడి విలువ ఆధారిత ఉత్పత్తులను పెంపొందించడంలో ఉన్న ఇబ్బందులను పరిష్కరిస్తూ, రవాణా మరియు మార్కెటింగ్ బ్రాండింగ్ విలువలను పెంచుతూ, దేశ విదేశీయ మార్కెట్లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రైతులకు అధిక లాభాలు పొందే విధంగా మౌలిక వసతులు మరియు సదుపాయాలను అభివృద్ధి చేస్తూ కోత అనంతర నష్టాన్ని నివారించి రైతుల ఆదాయాన్ని పెంచి, బ్రాండ్ ప్రమోషన్ ద్వారా అధిక ఆదాయం వచ్చే విధంగా రైతులకు శిక్షణ కార్యక్రమాలు అందించడం జరుగుతుంది,అదేవిధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల నుండి కల్పించబడే రాయితీలను కూడా రైతులకు అందజేయడం జరుగుతుంది,దేశవ్యాప్తంగా 53 ఉద్యాన క్లస్టర్లు ను గుర్తించగా, పైలట్ బేసిస్ లో మహబూబ్ నగర్ జిల్లాను ఎంపిక చేసుకొని ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది,మామిడి ఎగుమతిని పెంచే విధంగా, నాణ్యత ప్రమాణాలు పెంచడానికై రైతులు నెలవారిగా తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులైన కొమ్మ కత్తిరింపులు, కొమ్మ కత్తిరింపులు తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎరువుల యాజమాన్యం, చీడపీడల నివారణ, నీటి యాజమాన్యం, పూత మరియు పిందె దశలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు, పూత, పిందే రాలకుండా చేపట్టవలసిన చర్యలు, కోతదశలో పాటించవలసిన మెలకువలు, పంటకోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తల పై మదనపురం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్రీ సురేశ్ మరియు క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం లో భాగంగా రైతులకు అందజేసే వివిధ పథకాలు వాటి రాయితీలు తదితర వివరాలను తెలంగాణ ఉద్యాన అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ నర్సయ్య , అదేవిధంగా మామిడి సప్లై చైన్లో రైతులు విస్మరిస్తున్న అంశాలను కూలంకషంగా వివరించి మామిడి పండ్ల దిగుబడి పెరిగే విధంగా, నాణ్యత ప్రమాణాలు పెంచుకొని ఎగుమతి చేసి మంచి ధర పలికి రైతుకు లాభం వచ్చే విధంగా మెలకువలను గురించి జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి శ్రీ డి.నాగి రెడ్డి గారు రైతులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమములో ఉద్యాన అధికారులు కృష్ణయ్య, సురేశ్, శివతేజ మరియు మామిడి రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కొండా లక్ష్మణ్‌కు భారతరత్న ప్రకటించాలి



**చొప్పదండి,సెప్టెంబర్ 27 (నవభూమి):** ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు, తెలంగాణ తొలి ఉద్యమ ధృవతార మాజీ మంత్రివర్యులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కి భారత రత్న ప్రకటించాలని జాతీయ యువజన అవార్డు గ్రహీత అలవాల విష్ణు డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వం శాసనసభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కోరారు. బాపూజీ జయంతిసందర్భంగా రామడుగు మండలం గోపాల్రావుపేట పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి యువజన సంఘం నాయకుడు కమలాకర్, ప్రధానోపాధ్యాయులు శ్రీమతి శైలజ, శ్రీమతి హరిప్రియ, పద్మశాలి సంఘ నాయకులు మచ్చ లచ్చయ్య, కొలిపాక లక్ష్మణ్ ,రాములు, అలువాల శంకర్, రుద్ర నాగరాజ్, అలవాల గంగాధర్ ,జగదీష్, కొలిపాక ప్రవీణ్, కార్తీక్, ప్రవీణ్, శ్రీనివాస్, హరిప్రసాద్ పాల్గొన్నారు

# వంట గ్యాస్ సబ్సిడీ పత్రాల పంపిణీ



**(రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 27 నవభూమి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం గ్యారెంటీ పథకంలో భాగంగా శుక్రవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మహాలక్ష్మి పథకం లో ఎల్ పిజి సిలిండర్ లబ్దిదారులకు సబ్సిడీ అందజేశారు. అనంతరం 1,12 వ వార్డులలో ఓపెన్ జీమ్ లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణ, మందమర్రి తహసిల్దార్ సతీష్ కుమార్, కౌన్సిలర్లు,మున్సిపల్ అధికారులు, సిబ్బంది,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉర్దూ లెక్చరర్స్‌లను నియమించండి

■ **తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ (ఎస్.సి.ఈ.ఆర్టి) రమేష్‌కు ఉర్దూ జర్నలిస్టుల వినతి**

**మెదక్ ప్రతినిధి నవభూమి-** మెదక్ డైట్ కళాశాల లో ఉర్దూ లెక్చరర్స్ లు లేకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే ఉర్దూ లెక్చరర్స్ లనునియమించాలని డైట్ కళాశాల సందర్శనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ (ఎస్.సి.ఈ.ఆర్టి) జి. రమేష్ కు తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహ్మద్ రియాజుద్దీన్, జిల్లా అధ్యక్షులు మహ్మద్ ఇంతియజుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ యూసుఫ్ అలిలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ లో గల డైట్ కళాశాలలో ఉర్దూ బోధించడానికి ఉర్దూ లెక్చరర్స్ లేనందున కళాశాల ఏర్పాటైన ప్పటినుండి ఇప్పటివరకు రెగ్యులర్ ఉర్దూ లెక్చరర్స్ లేనందున విద్యార్థినులు, విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీచర్లను తయారు చేసే విద్యాలయంలోనే బోధించడానికి టీచర్లు లేకపోవడం వలన భవిష్యత్తు అందకారమవుతుందని, తెలంగాణ రాష్ట్రంలో ఉర్దూ రెండవ అధికార భాషగా ప్రకటించిన ఇప్పటి వరకు ఉర్దూ లెక్చరర్స్ లను నియమించ లేకపోవడం చాలా విచారకరమని, మెదక్ డైట్ కళాశాలలోని ఉర్దూ మీడియం లో 100 సీట్లు కేటాయించిన



లెక్చరర్స్ లేకపోవడం వలన తల్లిదండ్రులు మెదక్ డైట్ కళాశాలలో అడ్మిషన్లు తీసుకోవడానికి ఇబ్బంది పడుతు న్నారని తెలిపారు. ఇప్పటికైనా ఉర్దూ లెక్చరర్స్ ను నియమించాలని డైరెక్టర్ రమేష్ ను కోరగా స్పందించిన డైరెక్టర్ రమేష్ సమాధానం ఇస్తూ వీలైనంత త్వరగా ఉర్దూ లెక్చరర్స్ ను నియమించేటట్లు చర్యలు తీసుకుంటానని టియుడబ్ల్యూజేయు నాయకులకు హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు.

# దైవ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలి

■ **దేవుడు లేనిదే సృష్టి లేదని ప్రతి ఒక్కరు నమ్మాలి**

■ **రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య**

**వికారాబాద్ సెప్టెంబర్ 27 నవభూమి జిల్లా ప్రతినిధి-** సమాజంలో ప్రతి ఒక్కరు దైవచింతలలో పాలుపంచుకోవాలని దేవుడు ఒక్కడే దేవుడు లేనిదే సృష్టి లేదని ప్రతి ఒక్కరూ నమ్మాల్సిన అవసరం ఎంతైనా ఉందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు శుక్రవారం వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పేట మండలం లో రాళ్ల గుడిపల్లి గ్రామంలో మెతిడిస్ట్ చర్చి నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కూడా దేవాలయాలు నిర్మించుకోవాలని ప్రతినిత్యం భగవంతుని కొలుస్తే మనసు ప్రశాంతత ఉల్లాసంగా ఉంటుందని ఆయన అన్నారు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య తో పాటు ఆయన కుమార్తె డాక్టర్ శ్వేత కిషోర్ కుమార్ లు కలిసి చర్చి నిర్మాణానికి రెండు లక్షల నగదు మూడు లక్షల సామాగ్రి ఇప్పించేందుకు ముందుకు వచ్చారు గ్రామస్తులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ విద్యార్థి సంఘం కోఆర్డినేటర్ డాక్టర్ అరుణ్ కుమార్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ బి నర్సింలు గుప్తా డిసిసిబి డైరెక్టర్ పట్లోళ్ల అంజిరెడ్డి ఆర్ రమేష్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెరుకుల రాజేందర్ రమేష్ ఎం అంజయ్య రామచంద్రి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ డి లక్ష్మయ్య భీమారెడ్డి ఆశి రెడ్డి పాస్టర్లు ఏలియా అంజయ్య అడివయ్యా రమేష్ నారాయణ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు









# సీతకు అండగా నేస్తం వెల్ఫేర్ ఛారిటబుల్ ట్రస్ట్

■ **విద్యకు వైద్యానికి సహకారి నేస్తం ట్రస్ట్**

**బూర్గంపాడు సెప్టెంబర్ 27 నవభూమి:** మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోంపల్లి గ్రామానికి చెందిన మేడిజర్ల సీత కి రూ.8000 ల అర్దిక సహాయం అందించడం జరిగింది. ఈమె భర్త సమ్మయ్య రెండు సంవత్సరాల క్రితం క్యాన్సర్ వ్యాధితో మృతి చెందాడు. ఈమెకు ఇద్దరూ కుమారులు నవీన్ 22 సంవత్సరాల వికాస్, 19 సంవత్సరాలు వున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో తండ్రి చనిపోవడం వలన కుటుంబ ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా వున్నందున పెద్ద కొడుకు నవీన్ చదువు ఆపేసి సెక్యూరిటీ గార్డుగా పని చేస్తూ తల్లి సీత కి ఆసరాగా వున్నాడు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా కానీ కనీసం చిన్న కొడుకు నైన చదివించాలని, చదువుతోనైన వాళ్ళ తలరాత మారుతుందని ఉద్దేశ్యంతో డిగ్రీ చదివిస్తుంది. కూలీ పని కి వెళ్తే కానీ పూట కూడా గడవని పరిస్థితి వారిది, అలాంటి పరిస్థితుల్లో గత 8 నెలల నుండి సీత ని కూడా క్యాన్సర్ మహమ్మారి పట్టి పీడిస్తుంది. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా హైదరాబాద్ లో వైద్యం చేయించుకుంటనప్పటికీ అనారోగ్యంతో బాధపడుతూ కూలీ పనులకు వెళ్ళకపోవడంతో కుటుంబ పోషణ, వైద్య ఖర్చులకు కూడా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. తమకు వున్నా చిన్నపాటి పూరీ గుడిసె కూడా వర్షాలకు దెబ్బతినడంతో వుండటానికి ఇల్లు కూడా లేక దాతలు సహాయం చేయగలరని వేడుకుంటుంది. వీరి కుటుంబ దయనీయ పరిస్థితి మా నేస్తం ట్రస్ట్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ 8,000 ల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామ కొండా రెడ్డి మాట్లాడుతూ భర్త సమ్మయ్య క్యాన్సర్ వ్యాధితో చనిపోయిన బాధను దిగమింగుకుని కనీసం ఒక్క కొడుకు కైన మంచి భవిష్యత్ ని



అందించాలని, తను చదువుకోక పోయినప్పటికీ చదువు విలువ తెలిసి పేదరికం ను జయించాలంటే చదువే మార్గమని చిన్న కొడుకును చదివిస్తుంది.

# రెండు కళాశాల బస్సుల ఢీ

- డ్రైవర్ మృతి, మరో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు.
- నర్సాపూర్ బీవీఆర్ ఐటీ బస్సులు.
- పలువురు విద్యార్థులకు తీవ్ర గాయాలు
- ఆసుపత్రికు తరలింపు.



**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** నర్సాపూర్ సమీపంలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. బి.వి.ఆర్.ఐ.టి కళాశాలకు చెందిన రెండు బస్సులు నర్సాపూర్-సంగారెడ్డి ప్రధాన రహదారిపై ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒక బస్సు డ్రైవర్ అక్కడికక్కడే మరణించగా, మరో డ్రైవర్ కు, బస్సులో ఉన్న విద్యార్థులు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చేరారు. ప్రమాద తీవ్రత ఎంతైనా,






గాయపడిన విద్యార్థులందరూ ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. ఈ రెండు బస్సులు బి.వి.ఆర్.ఐ.టి. కళాశాలకు చెందినవే కావడం, వాటిలో విద్యార్థులు ప్రయాణిస్తుం డటం పెద్ద విషాదాన్ని కలిగించింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, ఇతర ప్రయాణికులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. వెంటనే అంబులెన్స్‌లు అక్కడికి చేరుకుని గాయపడిన విద్యార్థులను సమీప ఆసుపత్రులకు తరలించారు. అనంతరం నర్సాపూర్ పోలీసులు అక్కడికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కల్తీ, బ్లాక్ మార్కెటింగ్, ప్రజల ఆరోగ్యానికి చేటు

- సమాజంలో అశాంతి: షేక్ అబ్దుల్ బాసిత్

**కొత్తగూడెం సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** కల్తీ, బ్లాక్ మార్కెటింగ్, ప్రజల ఆరోగ్యాన్ని పాడు చేసి. సమాజంలో అశాంతి అలజడులను సృష్టించే మద్యం అశ్లీల సినిమాల వ్యాపారం చేయడం మహా పాపం అని , ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం,తెలిపారని జమాతే ఇస్లామీ హింద్, రుద్రం పూర్, రామవరం అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. శుక్రవారం ప్రత్యేక నమాజ్ సందర్భంగా రామవరం మున్సిపాలిటీలోని సుభాష్ చంద్రబోస్ నగర్, లోని మస్జీద్ ఏ అలి లో షేక్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ వ్యాపారం ధర్మ సమ్మతమైన ఉపాధి మార్గం అని, నీజాయితి పరులైన వ్యాపారులు, రేపు ప్రళయ దినాన తనతో పాటు స్వర్గంలో ఉంటారని, కొలతల్లో తూనికలలో దండి కొట్టరాదని హెచ్చరించాడని ప్రవక్త ముహమ్మద్ తెలిపారు. కానీ శాశ్వతం కాని ఈ జీవితంలో ధన సంపాదనే ధ్యేయంగా నేడు పసిపిల్లల ఆహారం మొదలు ప్రతిది కల్తీ చేస్తున్నారని, తద్వారా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు ఇది సరికాదని అన్నారు. తన మాటల ద్వారా కానీ చేతల ద్వారా తోటి వారిని బాధ పెట్టరాదని, సాటి వారి కష్టాలను దూరం చేస్తే దైవం మీ కష్టాలు దూరం చేస్తాడని ప్రవక్త ముహమ్మద్ తెలిపిన. బోధనలు



ఆచరించిడమే ఆయన మీద గౌరవం ప్రేమకు చిహ్నాలు అని తెలిపారు. ప్రజల ఆరోగ్యం తో ఆటలాడి, వారి ఆరోగ్యాన్ని పాడు చేసి, సమాజం లో అశాంతి అలజడులు సృష్టించే వారు ఎంతటి వారైనా కఠినం గా శిక్షీంచాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మస్జీద్ అద్యక్షుడు బాబా, సెక్రటరీ మస్తాన్, సభ్యులు ఇర్ఫాన్, మౌలానా రహ్మతుల్లాహ్, జావీద్ , జన్నత్ హూసైన్, అఫనాన్ పాల్గొన్నారు.

# సెర్ఫ్ వీవోఏలు వేతనాలు పెంచాలి

- ప్రభుత్వానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు విజ్ఞప్తి

**కొత్తగూడెం సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రములో సెర్ఫ్ పనిచేస్తున్న విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ ( వి ఓ ఏ )లు సుమారు 18 వేల మంది గ్రామాల్లో స్వయం సహాయక గ్రూప్ లు అభివృద్ధి కోసం 20 ఏళ్లుగా నిరంతరం కృషి చేస్తున్న కేవలం రూ.5 వేలు వేతనం ఇవ్వటం దురదృష్ట కరం అని కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం చుంచుపల్లి రజబలి భవన్ లో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ములుగు. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల స్థాయి వీవోఏ ల సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ గ్రామాల్లో పొదుపు సంఘాల అభివృద్ధి కి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ను ముందుకు తీసుకోని వెళ్లే వీవోఏ లు శ్రమ దోపిడీ కి గురి అవుతున్నారు అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వీఓఏ లు ఎదుర్కొనే సమస్యలు పదోన్నతి కల్పించి ఏపీఎం,సిసి లుగా. అకౌంట్స్ విభాగం లో నియమించాలి, కనీస వేతనం రూ.26 వేలు, పియఫ్, బీమా, హెల్త్ కార్డు, ప్రతినెల వేతనం వీఓఏ అకౌంట్ లోకి వచ్చే లా కృషి చేస్తా అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వీవోఏ లు వినతిపత్రం ను అందించారు. ఈ




కార్యక్రమం లో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగ్ నర్సింహారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్, ఖమ్మం జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి తోట రామ ఆంజనేయలు,వాసిరెడ్డి మురళి, వేల్పుల మల్లికార్జుజన్, ఎం. డి.యూసుఫ్,వేము రాంబాబు, వీఓఏ ల జిల్లా అధ్యక్షులు దాసం కనక లక్ష్మి, దుర్గ, జున్ను సత్యనారాయణ. శ్రీలత, నాగమని, సీత, నాగేశ్వరరావు, సఫియా, నిర్మల, విజయ్. తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాల నెపంతో వ్యక్తిని హత్య చేసిన ఘటనలో నిందితుడి అరెస్ట్: రిమాండ్‌కు తరలింపు

### వివరాలు వెల్లడించిన తొర్రూర్ సీఐ జగదీష్



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి-** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం గ్రామానికి చెందిన మల్లం యాకయ్య %ం/శీ% రామయ్య, వయసు 60, చిన్నముప్పారం అనే వ్యక్తిని మంత్రాలు చేశాడనే అనుమానంతో గురువారం ఉదయం సుమారు 6:30 లకు అదే గ్రామానికి చెందిన మల్లం రాజు %ం/శీ% వెంకటనర్సులు, వయసు 45, చిన్నముప్పారం, ముత్యాలమ్మ గుడి వద్ద మంచం కాలు తో తలపైన కొట్టి చంపినాడని అతని కొడుకు మల్లం రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి వెళ్లి విచారించి మల్లం రాజు అనే వ్యక్తి అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు సిఐ వెల్లడించారు.

## ఉత్తమ పర్యాటక గ్రామాలుగా నిర్మల్,సోమశిల

### అవార్డులను ప్రదానోత్సవం చేసిన భారత ఉపరాష్ట్రపతి జగ్దీప్ ధన్కడ్, చేతుల మీదుగా జిల్లా నుండి అవార్డు అందుకున్న నాగర్ కర్నూల్ పర్యాటకశాఖ అధికారి కల్వరాల నరసింహ



**వీపనగండ్ల సెప్టెంబర్ 28 నవభూమి-** మహబూబ్ నగర్ : 2024 సంవత్సరానికి గాను కేంద్ర పర్యాటక శాఖ ఎనిమిది కేటగిరీలలో నిర్వహించిన పోటీలలో ఉత్తమ పర్యాటక గ్రామం"క్రాఫ్ట్స్"కేటగిరీలో నిర్మల్ జిల్లా నిర్మల్,"స్పిరిచ్యువల్ - వెల్నెస్" కేటగిరీలో నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల గ్రామాలు ఎంపిక అయినట్లు తెలంగాణ సమాచార కేంద్రం,న్యూఢిల్లీ పౌర సంబంధాల అధికారి శుక్రవారం ఒక ప్రకటనాలో తెలిపారు.శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో "భారత ఉపరాష్ట్రపతి "జగ్దీప్ ధన్కడ్" ముఖ్య అతిథిగా హాజరై అవార్డుల ప్రదానోత్సవం చేశారు.నిర్మల్ జిల్లా నుండి అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,నిర్మల్ టాయ్స్,ఆర్ట్స్ సొసైటీ అధ్యక్షుడు ఎస్.పెంటయ్య, నాగర్ కర్నూల్ జిల్లా నుండి జిల్లా పర్యాటక శాఖ అధికారి టి.నర్సింహా అవార్డులను అందుకున్నారు.మంత్రి జూపల్లి కృషి వలన సోమశిల టూరిజం అభివృద్ధి జరిగిందని, అందుకే అవార్డు దక్కిందని కల్వరాల నరసింహ తెలిపారు.

## టీఎన్జీవో నేతను పరామర్శించిన నాయకులు

**తిరుమలాయపాలెం నవభూమి సెప్టెంబర్ 27-** ఖమ్మం నగరంలోని లక్ష్మీ మాధవ డాక్టర్ విమల హాస్పిటల్ లో గత వారం రోజులుగా వైరల్ ఫీవర్ తో బాధపడుతూ చికిత్స పొందుతున్న టీఎన్జీవో జిల్లా నాయకులు జమ్మి జైపాల్ ను గురువారం ఖమ్మం జిల్లా మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి శ్రీను ఉపాధ్యక్షులు కరాటే వేణు ప్రచార కార్యదర్శి జమ్మి వీరబాబు పరామర్శించారు. టీఎన్జీవో నాయకులు గంగవరపు బాలకృష్ణ జయపా ల్ ను పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.

# చొప్పదండిలో శుక్రవారం సభ, పోషణ అభియాన్



**చొప్పదండి, సెప్టెంబర్ 27 (నవభూమి):** చొప్పదండి లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సభ , పోషణ మహా ప్రోగ్రాం నిర్వహించారు. గర్భిణీ దశ నుండి బాలింత దశ వరకు వెయ్యి రోజుల ప్రాముఖ్యత, పోషకాహార ప్రాధాన్యత, రక్తహీనత గురించి వివరించారు. కిచెన్ గార్డెన్ ,పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ ఆసుపత్రి ప్రసవాలు, ఆరోగ్య మహిళ ప్రోగ్రాం పై అవగాహన కల్పించారు. 100 మంది గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ,వైస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి , మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి , జిల్లా ప్రోగ్రాం అధికారి సాజిదా , మున్సిపల్ కమిషనర్ నాగరాజు , సిడిపిఓ కస్తూరి , ఏసిడిపిఓ నర్సింగరాణి , ఐసిడిఎస్ సూపర్వైజర్ లు రమాదేవి, శశికిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు



**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ శ్రేణులు అనంతరం ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి ,పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు , కార్యదర్శి నర్సింలు, కంది మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి ,విఠల్ , ఎర్రోళ్ళ చిన్న ,శ్రవణ్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు

# కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి

**చొప్పదండి, సెప్టెంబర్ 27 (నవభూమి):** ఆచార్య కొండా లక్ష్మణ్ 109వ జయంతి శుక్రవారం పద్మశాలి జాగృతి సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సిరిపురం శ్రీనివాస్, దూస కైలాష్ పతి, కొక్కుల కనకయ్య, మారంపల్లి నాగభూషణం, సిరిపురం భాస్కర్, ఎలిగేటి జనార్ధన్, అనుమండ్ల కనుకయ్య, మారంపల్లి లచ్చయ్య, దాసరి లక్ష్మీనారాయణ, మావిడాల సత్యనారాయణ ,అనుమండ్ల అంజయ్య, బైరి చంద్రశేఖర్, సిరిపురం మొండయ్య, కట్ల మధు, రుద్ర ప్రభాకర్, సిరిపురం రవికుమార్ ,సిరిపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంఈఓను సత్కరించిన గోవర్ధనగిరి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు



**వీపనగండ్ల సెప్టెంబర్ 28 నవభూమి-** వీపనగండ్ల మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా ఉన్న నరసింహ ఇటీవల మండల విద్యాధికారిగా నియమింపబడినందుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం పూల బొకేతో శాలువా తో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, ఉపాధ్యాయులతో సహచర ఉపాధ్యాయునిగా ఉంటూ మండల విద్యాధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు బాధ్యతగా విద్యార్థుల భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దాలని వారు అన్నారు. ప్రభుత్వ పాఠ్యప్రణాళిక ప్రకారం పాటలు బోధించాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కురుమయ్య, సిపిఎం నాయకులు మహబూబ్ పాషా, కాంగ్రెస్ నాయకులు వెంకటస్వామి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సురేష్ రెడ్డి, శ్యామలా కరుణాకర్, లక్ష్మీదేవి, వివిధ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు


# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బెంచీలు అందజేసిన శ్యామల కరుణాకర్

**వీపనగండ్ల సెప్టెంబర్ 28 నవభూమి-** వీపనగండ్ల మండల పరిధిలోని గోవర్ధనగిరి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్యామలా కరుణాకర్ 15 వేల రూపాయల విలువ గల బెంచీలు మరియు కుర్చీలు విద్యార్థుల కోసం మరియు ఉపాధ్యాయుల కోసం వితరణ ఇచ్చి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్య విద్యార్థుల పట్ల నాకు అభిమానం అని అందుకే విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బంది పడకుండా తన వంతుగా ఈ సహాయం చేశానని తెలిపారు. భవిష్యత్తులో పాఠశాలకు తన వంతుగా భవిష్యత్తులో హార్థిక సహాయం చేస్తూనే ఉంటానని అన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సలహాలు సూచనలు పాటిస్తూ భవిష్యత్తును అభివృద్ధి పథంలోకి నడవాలని అన్నారు. అదేవిధంగా చదువులు బోధించిన ఉపాధ్యాయుల మరియు జన్మనిచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవాలని క్రమశిక్షణతో ఉంటూ ఏకాగ్రతతో చదువుతూ భవిష్యత్తులో పోటీ పరీక్షలో ఉత్తీర్ణులు కావాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థుల ఇబ్బందులను అర్థం చేసుకొని బెంచీలు సహాయం చేసిన శ్యామల కరుణాకర్ కు ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు. ఇదేవిధంగా దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ, ఉపాధ్యాయులు కురుమయ్య మిగతా



ఉపాధ్యాయ బృందం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సురేష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల స్థాయి కళోత్సవాలు



**కాటారం,సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున మండల స్థాయి కళోత్సవాలను నిర్వహించారు. మండల స్థాయి నుంచి ఆరు విభాగాల్లో జిల్లా స్థాయికి ఆరుగురిని ఎంపిక చేయడం జరిగింది. ఈ కల ఉత్సవాలకు ముఖ్య అతిథిగా కాటారం మండల విద్యాధికారి శ్రీదేవి, సభాధ్యక్షులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి ల ఆధ్వర్యంలో మండలం లోని ప్రభుత్వ, ప్రైవేటు,కేజీబీవీ గురుకుల పాఠశాలలు పాల్గొన్నాయి. ఈ కళోత్సవంలో జిల్లాకు గ్రూప్ డాన్స్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల సౌమ్య బృందం,పాటల పోటీల విభాగం లో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల దామరకుంట బాలిక మార్త, చిత్ర లేఖనంలో తెలంగాణ గిరిజన బాలికల గురుకుల కాటారం గీత్విక,కథలు చెప్పే పోటీలో తెలంగాణ సోషల్



వెల్ఫేర్ గురుకుల పాఠశాల బాలికలు దామరకుంట బాలిక జే.దమయంతి,వాయిద్య సంగీతంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుడు జి.సాత్విక్ జిల్లాకు ఎంపిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా సతీష్,ప్రతాప్ నాయక్,రాజారాం నాయక్,పద్మజ, విజయలక్ష్మి,ఇందిరా వ్యవహరించారు. ఈ కార్య క్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సమ్మయ్య, కవిత,రజిత,సుజాత,రాజు నాయక్,శ్రీధర్,సద్గుణ మండలం లోని ప్రభుత్వ ప్రైవేటు ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల సంక్షేమ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**







**నవభూమీ న్యూస్ సెప్టెంబర్ 27, 2024 :** వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో నిర్వహిస్తున్న వయోవృద్ధుల వారోత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణలో జిల్లా మహిళ, శిశు , వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాకథాన్ ర్యాలీ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, వివిధ సంఘాల నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, వయోవృద్ధుల సంక్షేమ, సంరక్షణ చట్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. వయోవృద్ధుల పోషణ, సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సి డి పి ఓ లు, అంగన్వాడి ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**నవభూమీ న్యూస్ సెప్టెంబర్ 27, 2024 :** గడ్డి మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నరు వాంకిడి మండలంలో శుక్రవారం సాయంత్రం 5గంటలకు వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. వాంకిడి మండల కేంద్రానికి చెందిన హీవ్రే నాందేవ్ ( 54) అనే వ్యక్తి గత సంవత్సరం నుండి పక్షవాతం లక్షణాలతో బాధపడుతూ ఉండేవాడు.. దాంతో తీవ్ర మనోవేదనకు గురై జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డి మందు తాగి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ తెలిపారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆచార్య

# కొండ లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి వేడుకలు

■ **నిస్వార్థ జీవి.... ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ గారు**








**హైదరాబాద్-నవభూమి:** జిల్లా పోలీస్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 106వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముందుగా కొండా లక్ష్మణ్ బాపూజీ ఫోటో కి పూలమాల అలంకరించి నివాళులు అర్పించారు.

అనంతరం ఎస్పీ మాట్లాడుతూ...కొండా లక్ష్మణ్ బాపూజీ ఒక నిస్వార్ధ జీవి అని, ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని, గాంధీజీ స్ఫూర్తితో భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని అవే విలువలను తమ జీవితాంతం పాటించి, తెలంగాణ రాష్ట్ర సాధనలో తొలి,మలి ఉద్యమాలలో పోరాడిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ దేశం గర్వించదగ్గ నేత అని , బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత, ప్రజాస్వామ్యకవాది మానవతావాది అయినటువంటి కొండా లక్ష్మణ్ బాపూజీ గారు మన జిల్లాలోని వాంకిడి మండలంలో జన్మించడం మన అదృష్టం అని తెలియజేశారు. ప్రతి ఒక్క గొప్ప వ్యక్తి నుంచి మనం కొన్ని అంశాలు నేర్చుకొని జీవితంలో అలవర్చుకోవాలని లక్ష్మణ్ కూడా 1969 లో తెలంగాణ ఉద్యమం లో తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసిన గొప్ప వ్యక్తి, అదేవిధంగా మలి దశ తెలంగాణ ఉద్యమంలో కూడా తను మరణించే వరకు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐలు కేశవులు, మార్కండేయ, ఆర్ ఐ లు పెద్దయ్య, అంజన్న, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# లోప పోషణ నివారణకు చర్యలు తీసుకోవాలి


■ **కలెక్టర్ జితీష్ వి పాటిల్**



**కొత్తగూడెం సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** శుక్రవారం నాడు జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషకాహార కార్యక్రమంపై జిల్లా వైద్య ఆరోగ్య మరియు మహిళా శిశు సంక్షేమ శాఖకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ జితేష్ .వి .పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో లోప పోషణ నివారణకి వైద్య శాఖ సమన్వయంతో క్షేత్రస్థాయిలో మెరుగైన సేవలు అందించి పోషణ లోపం లేకుండా చూడాలని అందుకుగాను ప్రతినెల మొదటి వారంలో అంగనవాడి కేంద్ర పరిధిలో నమోదైన గర్భిణీలను, పిల్లల యొక్క ఎత్తు బరువులు త్రుచి వారి యొక్క ఆరోగ్య స్థితిగతిపై వైద్య శాఖ సమన్వయంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఉన్న అంగనవాడి టీచర్లు ఎప్పటికప్పుడు వారి యొక్క ఆరోగ్య పరిస్థితులపై కుటుంబ సభ్యులకు తెలియజేసి సాధారణ స్థితికి వచ్చే వరకు పర్యవేక్షణ చేయాలని, అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో పెరటి తోటలు ఏర్పాటు చేసి స్థానికంగా లభించే పౌష్టికాహారాలపై గ్రామస్థాయిలో అవగాహన పెంచి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి భాగస్వామ్యం కావాలని, విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ డే రోజు వైద్య శాఖ సమన్వయంతో బరువులు ఎత్తులు క్రమం తప్పకుండా చూసి ఎన్ హెచ్ టి ఎస్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, గర్భిణీలకు ఎనీమియా వ్యాధి బారిన పడకుండా గర్భవతిగా ఉన్న సమయంలోనే పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ , జిల్లా సంక్షేమ అధికారిని వేల్పుల విజేత, డి ఐ ఓ బాలాజీ, జిల్లాలోని మెడికల్ ఆఫీసర్లు ,సిడిపిఓలు, సూపర్వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది మరియు ఐటి కోఆర్డినేటర్ పాల్గొనడం జరిగింది.

# అక్టోబర్ 3 నుండి 9 వరకు ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు

■ **అదనపు కలెక్టర్ వేణుగోపాల్**



**కొత్తగూడెం సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** అక్టోబర్ 3 నుండి 9 వరకు జరగనున్న ఓపెన్ పదవ తరగతి, ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో విద్యాశాఖ అధికారులతో ఓపెన్ ఇంటర్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ మూడు నుండి 9 వరకు థియరీ పరీక్షలు, 16 నుండి 23 వరకు ప్రాక్టికల్ ఎగ్జామ్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పదవ తరగతిలో 596 మంది విద్యార్థులు, ఇంటర్ పరీక్షలకు 631 మంది, విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఓపెన్ పదవ తరగతి, ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఆయా మండలాలలోని ఓపెన్ ఇంటర్ ఓపెన్ 10వ తరగతి పరీక్షా కేంద్రాలను ఆయా మండలాల తహసీల్దార్లు విధిగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఫ్లైయింగ్ స్క్వాడ్ , సెట్టింగ్స్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో తాగునీటి వసతి, టెంట్లు ఏర్పాటు చేయాలని, అధికారులను ఆదేశించారు. పరీక్షలు ప్రతి ఒకరోజు ఉదయం 9:00 నుంచి 12:00 వరకు మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 వరకు జరగనున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఓపెన్ 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు , జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు, చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు